విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 06, జూన్ 2024

బీసీ సోదరులను కలిసిన ఏపీయూడబ్ల్యూజే సభ్యులు

విశాలాంధ్ర - బన గానపల్లె : ఎమ్మె ల్యేగా బీసీ జనార్దన్ రెడ్డి గెలుపొందడం తో టీడీపీ కార్యాల యంలో బీసీ జనా ర్దన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బీసీ రాజా రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసి ఏపీయూడబ్ల్యూజే యూనియన్ సభ్యులు అభినం దనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీయూ డబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు మాదర్, బనగానపల్లె ప్రధాన కార్యదర్శి గుండం హరికృష్ణ, మండల అధ్యక్షుడు సయ్యద్, గౌరవ సలహాదారుడు రాజశేఖర్, సుబ్బయ్య, భూపాల్ యాదవ్, వంశీకృష్ణ, మదనహన్, సుభాష్, నాగేంద్ర ప్రసాద్, చంద్రాయుడు, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

జనసంద్రంగా మారిన వేల్పనూరు

విశాలాంధ్ర - వెలు గోడు : మండలంలోని వేల్పనూరు గ్రామం బుధవారం జన సంద్రంగా మారింది. రాష్ట్రంలో జరిగిన సార్వ త్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సునామీ సృష్టించి భారీగా 164 స్థానాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులు గెలవడం జరిగింది. శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యేగా బుడ్డా రాజశేఖర రెడ్డి గెలవడంతో ఆయనను అభినందించడానికి మహానంది, బండి ఆత్మకూరు, వెలు గోడు, ఆత్మకూరు, శ్రీశైలం మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఆయన స్వగ్రామం వేల్పనూరుకు క్యూ కట్టారు. అభినందించడానికి వచ్చిన వారితో జనసంద్రంగా మారింది.

ఫలించిన నాయకుల పూజలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోదిగిన భూమా అఖిలప్రియ మంగ ళవారం వెలు వడిన ఫలితాల్లో అత్య ధిక మెజారి టీతో గెలిచింది. దీంతో పార్టీ శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అఖిల ప్రియ గెలవాలని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని గతవారం దేశంలోని ప్రధాన ఆలయాలను ఉమ్మడి కర్నూలు జిల్లా టీడీపీ ఉపాధ్య క్షులు గూడూరు సంజీవరాయుడు, రాయల్ కాప్స్ యువ పొలిటికల్ ప్రెసిడెంట్ అంగం శివ రాయల్, కాశి గారి మనోజ్, గాజుల మహేష్, బత్తుల కిషోర్ కుమార్, రామిరెడ్డి, రవి, దర్శించుకుంటున్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు : దేశంలోని పంచభూత శివలింగాలను దర్శించుకొని బుధవారం తాము తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారిని ప్రత్యేక దర్శనం చేసుకుని, మొక్కులు చెల్లించుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. తమ పూజలు, మొక్కులు ఫలించాయని, అఖండ మెజారిటీతో భూమా అఖిలప్రియ గెలిచారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాబోతున్నదని తెలిపారు. కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని అన్నారు. భూమా అఖిలప్రియ గెలుపుతో ఆళ్లగడ్డ ప్రాంతంలో సంబరాలు మిన్నంటాయన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రాంతం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.బి

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఆటో..

విశాలాంధ్ర - రుద్రవరం: మండల పరిధిలోని ఆర్ నాగులవరం తిప్పారెడ్డిపల్లె గ్రామాల మార్గమధ్యంలో ఆర్ అండ్ బీ ప్రధాన రహదారిలో బుధవారం మోటార్ సైకిల్‌ను ఆటో ఢీకొనడంతో దంపతుల తోపాటు చిన్నారికి తీవ్ర గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. మండలంలోని టి.లింగందిన్నె గ్రామానికి చెందిన హరికృష్ణ, సరిత దంపతులు చిన్నారితో కలిసి మోటర్ సైకిల్‌పై రుద్రవరం వైపు నుండి తమ గ్రామానికి వెళుతుండగా అదే సమయంలో నరసాపురం వైపు నుండి రుద్రవరం వస్తున్న ఆటో ఎదురుగా వచ్చి ఢీకొంది. దీంతో బైకుపై ప్రయాణిస్తున్న దంపతులతో పాటు చిన్నారికి తీవ్ర గాయాలు అయ్యాయని తెలిపారు. తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగిందని తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విషయాలను తెలుసుకొని ఆటో మోటార్ సైకిల్‌ను రుద్రవరం పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిసింది. రుద్రవరం గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆటోలో అక్రమంగా బియ్యం తరలిస్తూ మోటర్ సైకిల్‌ను ఢీకొన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ సంఘటనకు సంబంధించిన ఆటోలోని వ్యక్తులు అక్కడి నుండి పరారైనట్లు సమాచారం.

రైతులకు విత్తనాలు, ఎరువులను సరఫరా చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర - నంద్యాల : జిల్లాలో వ్యవసాయాధికారులు రైతులకు విత్తనాలు, ఎరువులను సరఫరా చేయాలని, నకిలీ సీడ్స్ విత్తనాల ముఠా నాయకుడు, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డిని రైతులు, ప్రజలు ఓడించి ఇంటికి సాగనంపినందుకు సీపీఐ పార్టీ తరుపున సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు ధన్యవాదములు తెలిపారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ సీడ్స్ విత్తనాల ముఠా నాయకునిపై జిల్లా అధికారులు అక్రమాలను వెలికి తీయకపోతే పోచా ఇంటిని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. జిల్లాలో సకాలంలో వ్యవసాయాధికారులు రైతులకు విత్తనాలు, ఎరువులను సరఫరా చేయాలన్నారు. మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలకు పార్లమెంటు మెంబర్‌గా అధికారం అడ్డు పెట్టుకొని నకిలీ సీడ్స్ విత్తనాలను అన్ని రాష్ట్రాలకు సరాపర చేసి కోట్లు గడించి అధికారంలోకి రావాలనే తపనతో నంద్యాల పార్లమెంటు ఎన్నికలలో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినా రైతులు, ప్రజలు నకిలీ విత్తనాల వల్ల నష్టపోయినవాళ్లు, అతడి ఆసుపత్రికి అడ్డుగా ఉన్నారని బొగ్గు లైనులో ఉన్న ఇళ్లను కూల్చగొట్టిన ప్రజలు పోచాను ఓడించి ఇంటికి సాగనంపడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్, వ్యవసాయాధికారులు నకిలీ విత్తనాల ముఠా నాయకుడు పోచ బ్రహ్మానందరెడ్డిపై చట్టపరమైన చర్యలు చేపట్టకపోతే ఆయన ఇంటిని ముట్టడిస్తామన్నారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యుడు మోటా రాముడు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సోమన్న, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి, ప్రభాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రతాప్, జిల్లా కోశాధికారి సురేష్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి

విశాలాంధ్ర - నంద్యాల : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, నంద్యాల అడ్వకేట్స్ బార్ అసోసియేషన్, విద్యాశాఖ, గ్రీన్ కోర్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నంద్యాల కోర్టు ఆవరణలో, ప్రభుత్వ బాలికల కళాశాల ఆవరణలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, నంద్యాల అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రావినూతల దుర్గ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ భూపని వెంకటేశ్వర్లు, నంద్యాల ఐఎంఏ ప్రతినిధి డాక్టర్ నాగమణి, నేషనల్ గ్రీన్ కార్ప్ కోఆర్డినేటర్ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నంద్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రావినూతల దుర్గాప్రసాద్ అధ్యక్షతన నంద్యాల జిల్లా కోర్టు ఆవరణంలో రెడ్ క్రాస్ సొసైటీ, విద్యాశాఖ, నంద్యాల వైద్యుల సహకారంతో పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత దీనిపై సమాజంలోని ప్రతి ఒక్కరూ తీవ్రంగా కృషి చేయాలని, ప్రతి కుటుంబం ఈ విషయంపై ఆలోచించేలా రెడ్ క్రాస్ లాంటి స్వచ్ఛంద సంస్థలు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి సుధాకర్ రెడ్డి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ నాగమణి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి, వైస్ చైర్మన్ రెంటాల మారుతి కుమార్,కోశాధికారి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష, మద్దిలేటి, తెలకపల్లి చైతన్య, డిఎఫ్ఓ రాజు నాయక్ నంద్యాల మహిళా వైద్యులు డాక్టర్ నర్మదా డాక్టర్ అరుణ కుమారి, గ్రీన్ కోర్ ప్రతినిధులు, రెడ్ క్రాస్ సభ్యులు నయీమ్, సోహెల్, న్యాయవాదులు, ఉపాధ్యాయులు రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

సైకిల్‌కే జై కొట్టిన మండల ప్రజలు

- మండలంలో టీడీపీకి 2438మెజార్టీ
- సంబరాల్లో తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : సార్వత్రిక ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించిన టీడీపీకి కొలిమిగుండ్ల మండల ప్రజలు అండగా నిలబడ్డారు. అన్ని ఎన్నికల్లో వైసీపీకి అండగా ఉన్న ఈ మండల ఓటర్లు 2024 ఎన్నికల్లో సైకిల్ ఎక్కారు. మండలం నుండి టీడీపీ 2438 మెజార్టీని దక్కించుకుని వైసీపీ కంచుకోటను బద్దలు కొట్టారు. మండలం నుండి మెజార్టీ రావడంతో పాటుఎవరు ఊహించని విధంగా బనగానపల్లి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి 25,566 మెజార్టీతో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రామిరెడ్డిపై గెలుపొందారు. దీంతో టీడీపీ నాయకులు, కార్యకర్తల ఆనందానికి హద్దులు చెరిగి పోయాయి. స్థానిక ఎన్నికలతో పాటు 2014, 2019 సర్వత్రిక ఎన్నికల్లో 1180, 5800 మెజార్టీ వైసీపీకి మండలం నుండి లభించింది. 2019లో వైసీపీకి వచ్చిన 5,800 మెజార్టీని కట్టడి చేసి 2438 టీడీపీకి మెజార్టీ వచ్చేలా నాయకులు, కార్యకర్తలు కష్టపడ్డారు. సార్వత్రిక ఎన్నికలకు రెండు, మూడు నెలల నుండి ఆయా గ్రామాలకు చెందిన పలువురు వైసీపీ నాయకులు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి సైకిల్ ఎక్కారు. నాయకుల చేరికతో టీడీపీలో జోష్ పెరగడంతో పాటు బీసీ గెలుపుకు కష్టపడడంతో ఫలితం దక్కింది. కొలిమిగుండ్ల, కనకాద్రిపల్లి, పెట్నికోట, గోరుమాంపల్లి, బెలుం, కలవటాల, నాగిశెట్టిపల్లి, బందార్లపల్లి, ఇటిక్యాల తిమ్మనాయునిపేట తదితర గ్రామాలు పసుపుమయం కావడంతో కొన్ని గ్రామాల్లో వైసీపీకి మెజార్టీ వచ్చినా టీడీపీ ముందు నిలువ లేక పోయింది. మండలం నుండి టీడీపీకి మెజార్టీ రావడంతో ఆ పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంబరాలలో మునిగి పోయారు. భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచిన బీసీ జనార్దన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలపడానికి ఆయా గ్రామాల నుండి నాయకులు కార్యకర్తలు బనగానపల్లెకు తరలి వెళ్లారు. గెలుపులో కీలక పాత్ర పోషించిన టిడిపి సీనియర్ నాయకులు ఐవి పక్కిరా రెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

ఐటీఐ ప్రవేశానికి 10 చివరి తేదీ..

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో మొదటి విడత ప్రవేశములకు జూన్ 10 ఆఖరి తేది అని కళశాల ప్రిన్సిపాల్ పి.ప్రసాద్ తెలిపారు. నంద్యాల ప్రభుత్వ ఐటీఐలో చేరదలుచుకున్న విద్యార్థిని, విద్యార్థులు త్వరపడి జూన్ 10 సాయంత్రం 5 గంటలలోపు ఐటీఐ ఏపీజీఓవీ.ఇన్ అను వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు 10 తేదీ సాయంత్రం 5 గంటల లోపు ఐటీఐ కాళాశాల నందు తమ సర్టిఫికేట్లు వెరిఫికేషన్ చేసుకోవాలని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - ప్యాపిలి: ప్యాపిలి పట్టణంలో బీసీ కాలనీకి చెందిన బుధవారం జింకల పెద్దు కుమారుడు జింకల రమేష్ (23) వెంకటాంపల్లి రోడ్డు సమీపంలో ఒక కర్ణాటకకు చెందిన జీపు ప్రమాదవశాత్తు బైక్‌ను డీ కొనటంతో ఆయన అక్కడక్కడికే మృతి చెందాడు. మృతుడుకు భార్య ఇద్దరు పిల్లలు వున్నారు. జింకల రమేష్ పసుపల గ్రామం నుండి పాపిలికి బయలు దేరాడు. వెంకటంపల్లి గ్రామ సమీపంలోకి రాగానే జీపు మోటార్ సైకిల్ నుఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మొక్కుబడి తీర్చుకున్న టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - వెలు గోడు: శ్రీశైలం నియోజక వర్గ ఎమ్మెల్యేగా బుడ్డా రాజశేఖర రెడ్డి గెలిస్తే ఆంజ నేయ స్వామికి 101 టెంకాయలు కొడతా మని టీడీపీ నాయ కులు మొక్కుకున్నారు. ఆ మేరకు శ్రీశైలం నియోజవర్గం టీడీపీ ఎమ్మెల్యేగా బుడ్డా రాజశేఖర్ రెడ్డి 6 వేల మెజారిటీతో గెలిచారు. బుధవారం సాయంత్రం 4 గంటలకు వెలుగోడు లోని ఆంజనేయ స్వామి దేవాలయంలో కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. మండల అధ్యక్షుడు అన్నారపు శేసిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఖలీల్, మాజీ ఎంపీపీ ఎల్లాల కృష్ణుడు, మండ్ల శంకర రెడ్డి, జుటూరు శ్రీను, పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల ఇళ్ల వద్ద కోలాహలం

విశాలాంధ్ర-అవుకు: గత నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలను మంగళ వారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. ఈ ఫలితాలలో బనగానపల్లె నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి తన సమీప ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి కాటసాని రామిరెడ్డిపై 25566 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ విజయంతో మండలంలోని తెలుగు తమ్ముళ్లు సంబరాలు చేసుకుంటున్నారు. అందులో భాగంగా మండలంలోని రామాపురం గ్రామంలో తెలుగుదేశం సీనియర్ నాయకుడు ఇడమ కంటి వెంకట పకీరారెడ్డి, కునుకుంట్లలో గూడాల సోదరులు ప్రతాపరెడ్డి, మురళీధర్ రెడ్డి, సంఘ పట్నంలో ఉగ్రసేనారెడ్డి ల ఇళ్ల వద్ద అభిమానుల సందడితో ఆ ప్రాంతమంతా కోలాహలంగా మారింది. అభిమానులు పకీరారెడ్డిని పూలమాలతో ముంచెత్తి అభినందనలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విజయంలో ప్రతి తెలుగుదేశం నాయకుడు, కార్యకర్త కృషి ఎంతో ఉందని అన్నారు. ఈ విజయం ప్రతి కార్యకర్తకు అంకితం అని అన్నారు.

కూటమి విజయ సంబరాలు

విశాలాంధ్ర - నంద్యాల : ఎన్డీఏ కూటమి రాష్ట్రంలో ఘన విజయం సాధించిన సందర్భంగా నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం, కళా రాధన, క్రీడా కార్యాలయంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, టీడీపీ నాయకులు డాక్టర్ రవికృష్ణ కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. నంద్యాల ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన మాజీమంత్రి ఎన్ఎండీ ఫరూక్‌ను కలిసి, శాలువా, గజమాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ప్రజాగళం మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్‌తో సహా అన్ని అమలు చేసి ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాదన్నారు. దివ్యాంగుల సంక్షేమ సంఘం నాయకులు ఎంపీ వి.రమణయ్య, లయన్స్ క్లబ్ కార్యదర్శి సోమేశుల నాగరాజు, ప్రముఖ రంగ స్థల, సినీ, టీవీ నటుడు ఎస్ఆర్ఎస్ ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు పసుపులేటి జనార్ధన్, శివరామిరెడ్డిలు పాల్గొన్నారు.

చారిత్రాత్మక విజయాన్ని అందించిన ప్రజలకు నమస్సుమాంజలులు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే ఎన్ఎండీ ఫరూక్ నంద్యాల పట్టణంలో ఉన్న కార్యాలయం (ఖలీల్ టాకీస్) నందు విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నంద్యాల ఎమ్మెల్యేగా ఎన్నికైన ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ ఐదేళ్ల దుష్ట పరిపాలనకి ప్రజలు విసిగి, వేసారి ఊహించని విధంగా అద్భుతమైన తీర్పును ఇచ్చారన్నారు. నందమూరి తారక రామారావు టీడీపీ పెట్టిన తర్వాత ఇంత పెద్ద మొత్తంలో ఏనాడు రుచి చూడని విజయాన్ని అందించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి కోరుకున్న సందర్భంలోనే అద్భుతమైన మెజారిటీ రావటంతో రాష్ట్రానికి పునర్వైభవం వస్తుందన్నారు. అమరావతి, పోలవరం నిర్మాణంతో పాటుగా అభివృద్ధి సంక్షేమం జరుగుతాయనే ఒక నమ్మకం, విశ్వాసంతోనే ప్రజలు పెద్ద ఎత్తున చంద్రబాబు నాయకత్వాన్ని బలపరిచినట్లు తెలిపారు. జనసేన, బీజేపీ సమిష్టిగా పని చేయటం వలన భారీ మెజారిటీ రావటం జరిగిందన్నారు. అనంతరం ఎన్ఎండీ ఫరూక్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ కు నియోజకవర్గ ప్రము ఖులు, వివిధ పార్టీల నాయ కులు, అధికారులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పూలమాలలతో, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

శ్రీనివాసరెడ్డిను సన్మానించిన అభిమానులు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : కేంద్ర కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్, టీడీపీ నాయకులు చింతకుంట శ్రీనివాస రెడ్డిని బుధవారం అభిమా నులు సత్కరించారు. ఆళ్లగడ్డ ఉమ్మడి టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ విజయంలో వాసు కీలక పాత్ర వహించడం జరిగింది. దీంతో మంగళవారం జరిగిన ఎన్నికల కౌంటింగ్ ఫలితాలలో భూమా అఖిలప్రియ ఆళ్లగడ్డ తెదేపా ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆమె విజయంలో కీలక పాత్ర పోషించిన వాసును అభిమానులు సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

టీజీ భరత్‌ను కలిసిన వాసు: కర్నూలు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యేగా విజయం సాధించిన టీజీ భరత్‌ను బుధవారం కేంద్ర కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ చింతకుంట శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, టీడీపీ ఎన్నికల పరిశీలకులు, మాజీమంత్రి ఏరాసు ప్రతాప రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. వాసు సోదరుడు సీపీ రవీంద్రారెడ్డి, డాక్టర్ సీపీ రజనిష్, ఆళ్లగడ్డ మండల టీడీనీ నాయకులు బాచ్చాపురం శేఖర్ రెడ్డి ఉన్నారు.

టెండరు నోటీసు

బేతంచెర్ల నగర పంచాయితీ,
బేతంచెర్ల తేదీ 05.06.2024

బేతంచెర్ల నగర పంచాయితీలో నగర పంచాయితీ కమిషనర్ వారు పరిపాలనా విధుల నిర్వహణ నిమిత్తం తేదీ : 01-04-2024 నుండి తేదీ 31-3-2025 వరకు అద్దె ప్రాతిపదికన ప్రైవేట్ కారును బాడుగకు తీసుకొనుటకు కొటేషన్ల కోరబడుచున్నవి.

వ. నెం.	పనిపేరు	అంచనా మొత్తం	దరావత్తు మొత్తం	షెడ్యూలు ఖరీదు
1	2	3	4	5
	బేతంచెర్ల నగర పంచాయతీలో నగర పంచాయితీ కమిషనర్ వారు పరిపాలనా విధులు నిర్వహణ నిమిత్తము అద్దె ప్రాతిపదికన ప్రైవేట్ కారును సరఫరా చేయుటకు (సాధారణ విధులు)	రూ.35,000 నెలకు	రూ.7000/-	రూ.1000/-

నిబంధనలు : -

1) నెల ఒక్కటికి రూ.35,000/- కారు అద్దెకింద చెల్లించబడును. (నెల ఒక్కటికి 2500 కి.మీ)
2) సరఫరా చేయవలసిన వాహనము టాక్సీ అయి ఉండవలెను. డ్రైవరుకి డ్రైవింగ్ లైసెన్సు బ్యాడ్జి కలిగి ఉండవలెను.
3) రూ.35,000/- లలో డీజిల్ ఖర్చు, డ్రైవర్ బత్తా మరియు కారు బడుగ కలిసి ఉండును.

టెండర్ షెడ్యూల్ : -

1) టెండరు షెడ్యూలు జారీ చేయు తేదీ 06.06.2024
2) టెండరు షెడ్యూలు చెల్లించుటకు చివరి తేదీ 13.6.2024
3) టెండరు దాఖలు చేయుటకు చివరి తేదీ 13.6.2024 మధ్యాహ్నం 3 గం.ల వరకు
4) టెండరు ఓపెన్ చేయు తేదీ 13.6.2024 మధ్యాహ్నం 3 గంల తరువాత

వచ్చిన టెండర్లు స్వీకరించుటకు గానీ తిరస్కరించుటకు గానీ కమిషనర్, బేతంచెర్ల నగర పంచాయితీ వారికి అధికారం కలదు.

కమిషనర్
బేతంచెర్ల నగర పంచాయితీ

అఖిలప్రియ విజయంతో తెలుగు తమ్ముళ్ల జోష్

విశాలాంధ్ర - చాగలమర్రి : స్థానిక పాత బస్టాండ్‌లో ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా భూమా అఖిలప్రియ విజయం సాధించడంతో తెలుగు తమ్ముళ్ల సంబరాలు అంబరాన్ని అంటాయి. బుధవారం ఐదో ఎంపీటీసీ ఇంచార్జ్ కొలిమి హుస్సేన్ వల్లి ఆధ్వర్యంలో చాగలమరి పట్టణ టీడీపీ నాయకులు కార్యకర్తలు, భూమా అభిమానులు జనసేన నాయకులు కేక్ కోసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ బాష మాట్లాడుతూ ఇది ప్రజల విజయమని, టీడీపీ ప్రభుత్వం నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సహకారంతో చాగలమర్రి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. పట్టణ ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దగ్గరకు తీసుకొస్తే పరిష్కారం చేస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు సూపర్ సిక్స్ పథకాలను అందజేస్తామన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి తగిన గుణపాఠం చెప్పారన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కొలిమి మాబాష, కొలిమి చిన్న హుస్సేన్ వల్లి, హుస్సేన్ బాష, జనసేన నాయకులు సుబ్బయ్య, హుస్సేన్ పీర్, సోను, ముల్లా అజీమ్, దాదా బీడి బాష, నూర్ బాష, ముళ్ళ ఆలంసా గారి మౌలాలి, హనీఫ్, బషీర్, జెట్టి నాగరాజు టైలర్ ఖాదర్, అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

నీట్‌లో రావూస్ మెడికల్ అకాడమి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర- నంద్యాల: నీట్ 2024 ఫలితాల్లో రావూస్ మెడికల్ అకాడమి విద్యార్థులు అద్భుతమైన మార్కులు సాధించినట్లు కళాశాల చైర్మెన్ ఎఎంవీ అప్పారావు, డైరెక్టర్ మోనిచంద్ర తెలిపారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ సి.లీల మమత 676/720, వైడీ చందన 561/720, పి.శృతి కుమారి 529/720, బి.లక్ష్మీ శైలజ 476/720, ఎస్పీ సుబాన్ 470/720, నాగ కళ్యాణి 440/720. మార్కులతో రావూస్ విజయ పరంపర కొనసాగించారని తెలిపారు. రావూస్ కళాశాల 33 ఏళ్ల నుంచి క్రమం తప్పకుండా విజయాలు సాధిస్తుందని తెలిపారు. నీట్ 2024 ఫలితాలలో తమ విద్యార్థులు మంచి మారులు సాదించడం జరిగిందన్నారు. గత పదేళ్లుగా రావూస్ కళాశాల యాజమాన్య సారధ్యంలో రావుస్ మెడికల్ అకాడమి, సంజీవ నగర్ ఐసీ క్యాంపస్ నందు జాతీయ స్థాయి అధ్యాపక బృంధం వారితో నిర్వహిస్తూ ప్రతి సంవత్సరం అధ్భుతమైన ఫలితాలు సాధిస్తున్నామన్నారు. నీట్ 2024 నందు 300 మార్కులు సాధించిన విద్యార్థులకు ఎలాంటి ఫీజు లేకుండా ఉచితంగా శిక్షణ ఇస్తామని, ఈ అవకాశాన్ని నంద్యాల జిల్లా విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఇంతటి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్స్, నీట్ అధ్యాపక బృంధం పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: పర్యావరణ పరిరక్షణకు పాటుపడితే జీవకోటి క్షేమంగా ఉంటుందని రాంకో యూనిట్ హెడ్ రెడ్డి నాగరాజు అన్నారు. బుధవారం మండలంలోని కలవటాల గ్రామ సమీపంలో రాంకో సిమెంట్ పరిశ్రమ నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. రాంకో సిమెంట్ పరిశ్రమ ప్రాంతంలో 500 మొక్కలను నాటారు. ఆయన మాట్లాడుతూ పర్యావ రణానికి హాని కలిగితే మానవాళి మనుగడ కష్టంగా మారుతుందన్నారు. గాలి, నీరు, భూమి కాలుష్యం అవుతున్న నేటి తరుణంలో వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. చెట్లను నాటి పచ్చదనాన్ని పెంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకో వచ్చన్నారు. రాంకో జీఎం రవికుమార్, భరత్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో...

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 06, జూన్ 2024

ఎన్నికల విధుల్లో అందరి కృషి అభినందనీయం-ఎస్పీ కృష్ణకాంత్

విశాలాంధ్ర-కర్నూలు : పోలింగ్, కౌంటింగ్ బందోబస్తు విధుల్లో పాల్గొన్న పోలీసు సిబ్బందికి, కేంద్ర, రాష్ట్ర బలగాలు, ఇతర శాఖల అధికారుల కృషి, సేవలకు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ అభినందనలు తెలిపారు. బుధవారం ఆయన పోలీసు సిబ్బంది వివిధ కేంద్ర,రాష్ట్ర బలగాలకు ఆయన అభినందనలు తెలిపారు.పోలీంగ్, కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేలా సహకరించిన అన్ని వర్గాల ప్రజలు , రాజకీయ పార్టీలు, మీడియాకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో 2024 సార్వత్రిక ఎన్నికల పోలీంగ్, కౌంటింగ్ లలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా జిల్లా పోలీసు యంత్రాంగం, కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో బాగా పని చేసి విజయవంతంగా పూర్తి చేశారని, అందుకుగాను అభినందనలు తెలియజేస్తున్నామని కర్నూలు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ తెలిపారు. పోలీంగ్, కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేలా సహకరించినందుకు గానూ అన్ని వర్గాల ప్రజలు , రాజకీయ పార్టీలు, మీడియాకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కేంద్ర , పోలీసు బలగాలతో పాటు అన్ని శాఖల ఉద్యోగులు కలిసి కట్టుగా సమర్ధవంతంగా విధులు నిర్వహించడంలో అందరి కృషి ఉందన్నారు. ఎన్నికల విధుల్లో బాగా పని చేసిన కర్నూలు జిల్లా పోలీసు యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అందరూ బాగా పని చేశారని హెూంగార్డు స్థాయి నుండి అడిషనల్ ఎస్పీ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ నిర్విరామంగా కృషి చేశారని ఎస్పీ కొనియాడారు.

ఇది ప్రజా విజయమే..!

ఇక రాక్షస పాలనకు చరమగీతం
ప్రజలకిచ్చిన హామీలు నెరవేరుస్తాం- తిక్కారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : రాష్ట్ర ప్రజలు తెలుగుదేశం పార్టీకి ఇచ్చిన భారీ విజయం అందించారనీ, ఇది ప్రజా విజయంగా భావిస్తున్నామని, రాక్షసపాలనకు చరమగీతం పాడారని, ప్రజలు మాపై నమ్మకంతో బాధ్యత అప్పగించారని వారికి ఇచ్చిన హామీలు అమలు పరుస్తామని టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి అన్నారు.బుధవారం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదేళ్ల నుండి ప్రజలు, యువకులు, ఉద్యోగులు అన్ని వర్గాల వారు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రజలు అన్ని సహించి ఎన్నికలలో ఓటనే ఆయుధంతో బుద్ధిచెప్పారని అధికారంలో ఉన్న వైసీపీకి కనీసం ప్రతిపక్ష హెూదా కూడా లేకుండా చేశారన్నారు. జిల్లాలో చంద్రబాబునాయుడు బీసీలకు పెద్దపీట వేశారన్నారు. కర్నూలు ఎంపీగా అనేక అగ్రనేతలు విజయం సాధించిన కర్నూలు పార్లమెంట్ సీటుకు ఎంపీటీసీ స్థాయి వ్యక్తికి ఎంపీ సీటు కేటాయించడం జరిగిందని ప్రజలను ఆదరించి లక్ష ఓట్లపై చిలుకు ఓట్లతో ఎంపీ అభ్యర్థిగా బస్తీపాడు నాగరాజును గెలిపించడం జరిగిందని, మాజీ ఉప ముఖ్యమంత్రి తనయుడు కేఈ శ్యాంబాబును పత్తికొండ నుండి విజయం సాధించాన్నారు. ఎంతో అభివృద్ధి చేశానని చెప్పుకుంటూ, కోట్ల, కేఈ కుటుంబాలపై అనుచిత వ్యాక్యలు చేస్తూ, అసెంబ్లీలో పిట్టకథలు చెప్పె మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని కూడా ప్రజలు ఓడించి వైసీపీకి బుద్ధిచెప్పారన్నారు. రాష్ట్రంలో తిరిగి 154 స్థానాల్లో విజయం సాధిస్తామని జగన్ మోహన్‌రెడ్డి చెప్పడంతో వైసీపీ కార్య కర్తలు ఆయన మాటలు నమ్మి కోట్లరూపాయలు బెట్టింగ్ పెట్టి మోసపోయారని విమర్శించారు.ప్రజలు తమపార్టీపై ఉంచిన నమ్మకాన్ని ముఖ్యంగా వేదవతి, గుండ్రేవుల, హైకోర్టు బెంచ్ ఏర్పాటు విషయంపై పార్టీ అధినేతతో మాట్లాడి సమస్య పరిష్కారమయ్యేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం కర్నూలు ఎంపీగా విజయం సాధించిన బస్తిపాడు నాగరాజు,పత్తికొండ ఎమ్మెల్యేగా విజయం సాధించిన కేఈ శ్యాంబాబుకు శాలువా కప్పి పూలమాలలో సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేశారు. అనంతరం టీడీపీ కార్యాలయం వద్ద మిఠాయిల పంపిణీ చేశారు. అంతకు ముందు ఎమ్మెల్యేగా విజయం సాధించిన కేఈ శ్యాంబాబు మాట్లాడుతూ తన విజయానికి కృషిచేసిన పార్టీ నేతలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియచేశారు. వెనుకబడిన పత్తికొండ నియోజకవర్గంలో అనేక సమస్యలున్నాయని వాటి పరిష్కారం కోసం కృషిచేస్తానన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల లోపు పార్టీని బలోపేతంపై కూడా దృష్టిసారించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఎంపీగా విజయం సాధించి బస్తిపాడు నాగరాజు మాట్లాడుతూ ప్రజలు తమపై నమ్మకంతోనే గెలిపించారన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టులు వేదవతి, గుండ్రేవుల, ఆర్డీఎస్ లాంటి ప్రాజెక్టులు పూర్తి చేయడానికి తన వంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారు.టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావుయాదవ్, మాజీ ఎంపీ సంజీవకుమార్, కేవీ సుబ్బారెడ్డి తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా సంఘం అధ్యక్షురాలు ముంతాజ్, అరుణ,నాయకులు జేమ్స్, హనుమంతరాయ చౌదరి, నాగేంద్రకుమార్, సత్రం రామకృష్ణ, నవీన్ తదితరులు ఉన్నారు.

ఎట్టకేలకు కోడుమూరులో టీడీపీ విజయం

కోడుమూరు నియోజకవర్గంలో 1985 సుదీర్ఘానంతరం సుమారు (4 దశాబ్దాలు) తర్వాత టీడీపీ విజయకేతనం ఎగుర వేసిందని టీడీపీ జిల్లా అధ్యక్షులు ప్యాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ టీడీపీని ఆదరించిన ప్రజలకు , పార్టీ విజయం కోసం శ్రమించిన కార్యకర్తలకు నాయకులను ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు. అఖండ విజయం సాధించిన బొగ్గుల దస్తగిరిని ఆయన అభినందించారు. కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసి మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం-ఎమ్మెల్యే కేఈ

విశాలాంధ్ర-పత్తికొండ: ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ఎమ్మెల్యే కేఈ. శ్యాంబాబు పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యేగా గెలిచిన మొదటి సారి కేఈ.శ్యాం బాబు పత్తికొండకు రావడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ముందుగా అంబేద్కర్ సర్కిల్ నుండి నాలుగు స్తంభాల కూడలి మీదుగా పార్టీ కార్యకర్తలు బాణసంచా పేలుస్తూ పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. కేఈ శ్యాంబాబుకు పార్టీ శ్రేణులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 2024 సాధారణ ఎన్నికలలో తనను ఆదరించిన నియోజకవర్గ ప్రజలకు, విజయానికి కృషి చేసిన పార్టీ శ్రేణులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ, తుగ్గలి, మద్దికేర, క్రిష్ణగిరి, వెల్దుర్తి మండలాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మండలంలో టీడీసీ సంబరాలు

వెల్దుర్తి: మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇండ్ల దగ్గర మండల కార్యకర్తలు ఆయా గ్రామాల్లోని నాయ కులు దగ్గర నుంచి కార్యకర్తల వరకు మండల హెడ్ క్వార్టర్‌లో మాజీ ఎంపీపీ ఎల్.ఈ.జ్ఞానేశ్వర్ గౌడ్, ఇంటిదగ్గర మండల కార్యకర్తలతో సందడి నెలకొంది. నాయకులకు పూలమాలలు వేసి టపాసులు కాల్చి కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. మాజీ ఎంపీపీ ఎల్.ఈ. జ్ఞానేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరూ సైకిల్ గుర్తుకు ఓటేసి కే.ఈ.శ్యాంబాబుని గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రత్నపల్లె ఆనంద్, వడ్డే మల్లికార్జున, సిద్ధన గట్టు వెంకటేష్, వడ్డే మహేష్ బాబులు పాల్గొన్నారు.

ఎస్బీఐ బ్యాంకు సిబ్బంది ఆర్థికసాయం

విశాలాంధ్ర-కోసిగి : స్థానికఎస్బీఐ బ్యాంకులో పనిచేసిన ఎర్రదిమ్మన్న గారి చిన్నారెడ్డి (50)అనే వ్యక్తి అనారోగ్యంతో మరణించగా మృతుని కుటుంబ సభ్యులకుస్టేట్ బ్యాంక్ సిబ్బంది బుధవారం ఆర్థికసాయం చేశారు.గతంలో ఎస్బీఐ బ్యాంకులో పని చేసిన ఉద్యోగులు, ప్రస్తుతం పని చేస్తున్న సిబ్బంది అందరూ కలిసి రూ.55 వేల నగదుతో పాటుగా మరో రూ.5 వేల విలువగల ఇంటి సరుకులు అందజేశారు.బ్యాంక్ మేనేజర్ అనిల్ కుమార్, రఘు, వీరేష్‌లు పాల్గొన్నారు.

పార్టీ నాయకులు.. కార్యకర్తలకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-చిప్పగిరి: ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ అభ్యర్థి వీరభద్ర గౌడ్ పేర్కొన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రమైన ఆలూరు పార్టీ కార్యాలయంలో కార్యకర్తల ఆత్మీయ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వీరభద్రగౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు వెంట ఉంటూ ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ భారీ మెజార్టీతో గెలిచినప్పటికీ 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి పూర్తిగా మెజార్టీ తగ్గించినందుకు పార్టీ శ్రేణులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్య వాదాలు తెలియజేస్తున్నానన్నారు.కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆలూరు అడ్డా ఎప్పటికీ వైసీపీ అడ్డానే...!

విశాలాంధ్ర-దేవనకొండ: వైసీపీ ఈ ఎన్నికల్లో ఆలూరు అసెంబ్లీ లో హిస్టరీని క్రియేట్ చేసిందనీ దేవనకొండ మండల వైసీపీ సీనియర్ నాయకులు దివాకర్ నాయుడు అన్నారు. వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం లోనూ 2, 831 ఓట్ల మెజార్టీ, దేవనకొండ మండల లో 1600 ఓట్లు మెజార్టీ సాధించి విజయాన్ని ఈసారి చవి చూసిందన్నారు. ఆలూరు నియోజకవర్గం లో మతాలు, కులాలకు అతీతంగా ఒక్కటై ఫ్యాన్ కు జై కొట్టారు. ప్రజలు అసలు అభ్యర్థులను చూడలేదు ఒకే ఒక లక్ష్యం టీడీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా జనం బటన్ నొక్కారని ఆలూరు నియోజకవర్గం లో దేవనకొండ మండలం టిడిపి కి వైసిపికి గట్టి పోటీనే ఇచ్చింది. వైసీపీ అభ్యర్థి వీరుపాక్షికి ఓటు వేసిన ప్రతి ఒక్క ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. వైసీపీ తో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడిచింది అని అన్నారు, కానీ ఇప్పటినుంచి రాక్షస పాలనతో రాష్ట్ర ముందుకు పోతుందని మండల ప్రజలకు తెలియజేశారు.

కూటమి విజయానికి జనసేన పాత్ర కీలకం

జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కో-ఆర్డినేటర్ చింతా సురేష్‌బాబు

విశాలాంధ్ర-కల్లూరు: రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి విజయానికి జనసేన పార్టీ కీలక పాత్ర పోషించింది జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కో-ఆర్డినేటర్ చింతా సురేష్‌బాబు పేర్కొన్నారు.ఈ మేరకు బుధవారం స్థానిక జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్‌బాబు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో గెలుపొందిన కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రజలు మార్పు కోసం జనసేన పార్టీ గత మూడు సంవత్సరాల నుండి ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వమని పవన్ కళ్యాణ్ మాట మీద నిలబడి ఆలోచించి ఓటు వేశారని వారికి కృతజ్ఞతతో రుణపడి ఉంటామన్నారు. పవన్ కళ్యాణ్ రూపొందించిన వ్యూహం సక్సెస్ అయిందని జగన్‌రెడ్డి ప్రభుత్వానికి చరమగీతం పాడడానికి, కూటమి విజయానికి జనసేన పార్టీ కీలక పాత్ర పోషించిందని చెప్పుకొచ్చారు. 2019లో కనివిని ఎరుగని రీతిలో ప్రజలు వైసీపీకి 151 స్థానాలు కట్టబెట్టారని ఐదేళ్ల పాలనలో జగన్ చేసిన అరాచకాలు, దోపిడీలను ఇక్కడితో అడ్డుకట్ట పడిందన్నారు. కేవలం 11 స్థానాలకే ప్రజలు పరిమితం చేశారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు మంచి చేసే దిశగా మంచి పాలన అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం కేక్‌కట్ చేసి స్వీట్లు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో వెంకప్ప, మంజునాథ్, బజారి, సుధాకర్, సుమలత షబ్బీర్, సతీష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ టీడీపీ కైవసం అవుతుంది-ఎమ్మెల్యే టి.జి.భరత్

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు: కర్నూలు నగర పాలక సంస్థ త్వరలోనే తెలుగుదేశం పార్టీ కైవసం అవుతుందని కర్నూలు ఎమ్మెల్యే టి.జి భరత్ అన్నారు. బుధవారం నగరంలోని టి.జి.భరత్ కార్యాలయంలో 3వ వార్డు కార్పొరేటర్ షాజహాన్ పర్వీన్, 6వ వార్డు కార్పొరేటర్ షేక్ నీలోఫర్, 13వ వార్డు కార్పొరేటర్ విజయలక్ష్మిలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే టి.జి.భరత్ వీరికి కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే టి.జి.భరత్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో వార్డుల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ఎమ్మెల్యేగా తన నాయకత్వంలో పనిచేస్తే ప్రజలకు మంచి జరుగుతుందని ఇప్పుడు కార్పొరేటర్లు గ్రహించారన్నారు. కర్నూలు అభివృద్ధి తనతోనే సాధ్యమన్నారు.అందుకే కార్పొరేటర్లు సైతంజైకొట్టి తమ పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. వీరే కాకుండా తెలుగు దేశం పార్టీలో చేరేందుకు పలువురు కార్పొరేటర్లు సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యే టి.జి భరత్ తెలిపారు. తమ ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ నిధులను సక్రమంగా వినియోగించి నగరాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళతామన్నారు.పార్టీలో చేరిన వారిలో నాయకులు క్రిష్ణ, ఖాదర్‌బాషా, హకీమ్, షేక్ నజీర్, తదితరులు ఉన్నారు.

టీజీకి అభినందనల వెల్లువ

కర్నూలు ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన టీజీ భరత్‌కు పలువురు ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు అభినందనలు తెలిపారు. బుధవారం స్థానిక మౌర్యఇన్‌లోని పార్టీ కార్యాలయంలో నగరపాలక సంస్థ 8వ వార్డు కార్పొరేటర్ కురువ పరమేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పార్టీశ్రేణులు తరలివచ్చి టీజీని కలసి శుభాకాంక్షలు తెలిపారు.

చంద్రబాబు విజన్‌కు పట్టం కట్టిన రాష్ట్ర ప్రజలు

విశాలాంధ్ర-పెద్దకడబూరు : ఏపీ ప్రజలు టీడీపీ అధినేత చంద్రబాబు విజన్‌కు పట్టం కట్టారని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని ఆయన స్వగృహంలో టీడీపీ మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న అధ్యక్షతన విలేకరుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనకు ఏపీ ప్రజలు చరమగీతం పాడారన్నారు. ఏపీ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఏపీ ప్రజలు టీడీపీకి మెజారిటీ ఇచ్చారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మంత్రాలయం పీఠంపై టీడీపీ జెండా ఎగుర వేయడానికి ఎంతో కృషి చేశామన్నారు. అయితే టీడీపీకి విజయం తృటిలో తప్పిందన్నారు. అయినా కార్యకర్తలు ఎవరూ అధైర్య పడొద్దని, మంత్రాలయం ఇన్‌చార్జ్ రాఘవేంద్రరెడ్డి నాయకత్వంలో అందరికీ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. జగనాసురుడనే రాక్షసుని చేతిలో నుండి రాష్ట్రానికి విముక్తి లభించిందని తెలిపారు. టీడీపీ విజయానికి కృషి చేసిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఏసేపు, మాజీసర్పంచు నరసన్న, నాయకులు మీ సేవ ఆంజనేయులు, తలారి అంజి, బొగ్గుల తిక్కన్న తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలి నాగేంద్రకు వెల్లువెత్తిన అభినందన వెల్లువ

విశాలాంధ్ర-తుగ్గలి: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్రకు మండలంలోని టీడీపీ నాయకులు అభినందనలతో ముంచెత్తారు. మంగళవారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో పత్తి కొండ నియోజకవర్గం కె.ఈ. శ్యాంబాబు 15 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందడంతో అందుకు కీలకపాత్ర వహించినటువంటి తుగ్గలి నాగేంద్రకు అభినందనలతో టీడీపీ నాయకులు , కార్యకర్తలు గ్రామ ప్రజలు తన నివాసంలో అభినందనలతో సన్మానాలతో ముంచేత్తారు.ఉప్పర్లపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం కలిసి ఘనంగా సన్మానించారు. తుగ్గలిలోని నాగేంద్ర నివాసంలో ఉప్పర్లపల్లి టిడిపి నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల తెలుగుదేశం పార్టీ నాయకుల, కార్యకర్తల సమిష్టి కృషితో కే.ఈ శ్యాం బాబుకు 2 వేల పైన మెజారిటీని అందించామని వారు తెలియజేశారు. తద్వారా 14,211 ఓట్ల మెజారిటీతో కే.ఈ శ్యాంబాబు విజయకేతనం ఎగురవేశారు అని వారు అన్నారు.ఎన్డీఏ కూటమి ప్రభంజనానికి అధికార వైసీపీ పార్టీకు ప్రతిపక్ష హెూదా కూడా దక్కలేదని పవన్ చెప్పినట్లే వైసీపీ పార్టీని అతల పాతాళానికి తొక్కి పారేశారని వారు తెలియజేశారు.

తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీల కూటమి సూపర్ సక్సెస్ అయిందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అప్పా వేణు, నీలా ప్రసాద్, ఈశ్వరయ్య, అప్పా జగన్, నాగేంద్ర, వై శ్రీనివాసులు, బి.తిరుపాల్ నాయక్, హరిజన కంబగిరి తదితర టిడిపి నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేఈ శ్యాంబాబు విజయంపై హర్షం

విశాలాంధ్ర-క్రిష్ణగిరి : సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ఘనవిజయం సాధించారు. దీంతో పార్టీ నాయకులు నబి సాహెబ్, శ్రీరాములు, రఫీ సాహెబ్, గురుస్వామి, కార్యకర్తలు, అభిమానులు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు విశాలాంధ్రతో మాట్లాడుతూ పత్తికొండ వైసీపీ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న కంగాటి శ్రీదేవి పై 15,400 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారన్నారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలన ఎంతో అనాలోచితంగా, దుర్మార్గంగా,అన్యాయంగా ఉందని రాష్ట్ర ప్రజలు భావించి వైసీపీకి ప్రతిపక్ష హెూదా లేకుండా ప్రజలు ఓడించారన్నారు. నియోజకవర్గానికి వస్తే సంక్షేమం తప్ప ఎక్కడ అభివృద్ధి చేసిన పాపాన పోలేదని ప్రజలు బాగా ఆలోచించి ఓట్లు వేశారన్నారు. చంద్రబాబు పాలనలో అభివృద్ధి జరుగుతుందని మేము నమ్ముతున్నామన్నారు.టీడీపీ ప్రభుత్వం రాష్ట్రంలో పరిపాలన ఒక క్రమబద్ధంగా, న్యాయబద్ధంగా చంద్రబాబు తీసుకెళ్తాడని వారు తెలిపారు. మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు తప్పకుండా అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాడన్నారు. మండలంలో 36,902 ఓట్లు ఉండగా 32,380 ఓట్లు పోలయ్యాయి. మండలంలో టీడీపీకి-4,281 ఓట్లు మెజార్టీ ఇచ్చారన్నారు. మండలంలోని ఓటర్ మహాశయులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, మురళి, భాస్కర్, హరి శంకర్, రవికుమార్, సుదర్శనం, రాముడు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ఓటమి సాధారణమే నిరుత్సాహం వద్దు

విశాలాంధ్ర-కర్నూలు సిటీ: ఎన్నికలలో గెలుపు ఓటమి సర్వసాధారణమేనని, కార్యకర్తలు ఎవరు కూడా నిరుత్సాహ పడకుండా పార్టీతో కలసి నడవాలని కర్నూలు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి ఏఎండి ఇంతియాజ్ తెలిపారు. బుధవారం ఎన్ ఆర్ పేట లోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏఎండి ఇంతియాజ్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా కర్నూలు నగరంలో కర్నూలు వైసీపీ అభ్యర్థిగా 72 రోజులు ప్రచారం నిర్వహించాలనని, ఆ సమయంలో కర్నూలు ప్రజలు చూపించిన ఆప్యాయత ప్రేమ ఎప్పటికీ మరువలేనని చెప్పారు. తెలుగుదేశం పార్టీ తరఫున గెలుపొందిన ఎమ్మెల్యే టీజీ భరత్‌ను ఆయన అభినందించారు. నగరంలో తాగునీరు, నిరుద్యోగం, పారిశుద్ధ్యం, అభివృద్ధి తదితర ప్రధాన సమస్యలపై కొత్తగా ఎమ్మెల్యేగా ఎన్నికైన టీజీ భరత్ దృష్టి సారించాలని ఏఎండి ఇంతియాజ్ సూచించారు. రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకున్నారని,ఈ కారణంగానే వైసీపీకి ఆశించిన ఫలితాలు రాలేదని భావిస్తున్నట్టు ఆయన చెప్పారు. ప్రతిపక్షంలో ఉండి ప్రజలకు అండగా ఉంటామని ఆయన తెలిపారు.

ఆలూరు అభివృద్ధికి కృషి చేస్తా-ఎమ్మెల్యే విరుపాక్షి

విశాలాంధ్ర-చిప్పగిరి: ఆలూరు నియోజక వర్గ ప్రజలు తనపై నమ్మకం ఉంచి వారి అమూల్యమైన ఓటేసి ఆలూరు ఎమ్మెల్యేగా గెలిపించి నందుకు నియోజక వర్గ ప్రజలకు అభినందనలు తెలుపుతూ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని విరుపాక్షి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన చిప్పగిరిలోని ఆయన స్వగృహం నందు పార్టీ శ్రేణులు కోలాహలం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అనుకున్న స్థానాలు గెలవలేనప్పటికీ ఆలూరు నియోజకవర్గం ప్రజలు నాపై నమ్మకము ఉంచి గెలిపించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని నియోజకవర్గ ప్రజలకు హామీ ఇస్తున్నామన్నారు.

ఇండియా కూటమికి మెరుగైన ఫలితాలు

విశాలాంధ్ర-పత్తికొండ: ఈనెల 4న వెలువడిన ఫలితాల్లో దేశవ్యాప్తంగా ఇండియా కూటమి మెరుగైన ఫలితాలు సాధించిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి క్రాంతి నాయుడు పేర్కొన్నారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మే 13 న జరిగిన సాధారణ ఎన్నికలలో ఎన్డీఏ కూటమికి దీటుగా, ఇండియా కూటమి ని ప్రజలు ఆదరించి మెరుగైన ఫలితాలు ఇవ్వడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అవినీతి, అరాచక పాలనకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ కి పూర్వ వైభవం తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు. పత్తికొండ నియోజకవర్గానికి నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి ప్రసాద్ బాబు, నాయకులు రవి, మహమ్మద్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

KVB Karur Vysya Bank
Smart way to bank

బంగారు నగల వేలం ప్రకటన

ఈ దిగువ తెలిపిన నగలను బ్యాంకు వారు బహిరంగ వేలం వేయు నిర్ణయించినారు కావున తెలియజేయడమైనది.
వేలం జరుగు స్థలము : **ద కరూర్ వైశ్య బ్యాంక్ లిమిటెడ్, ప్లాట్ నెంబర్ : 91, ప్రైం ఎంక్లేవ్, రోడ్ నెం.4 వెంకటరమణ కాలనీ, కర్నూలు-518003, ఫోన్ నెంబర్ : 252334, 252335.**
నగల తనిఖీ తేదీ, సమయం : 25వ తేదీ మధ్యాహ్నం 12.00 గంటలకు,
వేలం జరుగు తేదీ సమయం : 25వ తేదీ మధ్యాహ్నం 1.00 గంటలకు,

వ.నెం	రుణగ్రహీత పేరు & చిరునామా	ఖాతా నెం :	మొత్తం బరువు	నికర బరువు
1	తోట సుధాకరమ్మ ప్లాట్ నెంబర్ 101, వి.ఆర్.సి.కాంప్లెక్స్, ఎన్‌జీఓ కాలనీ, నంద్యాల- 518501 నంద్యాల జిల్లా, ఫోన్ నెం : 9948702376	1499917000028583	58.80 గ్రా	42.750 గ్రా.

ముఖ్య నియమ నిబంధనలు...

1. పైన తెలిపిన రుణ గ్రహీతలకు గతంలో జారీ చేసిన నోటీసులకు అవి ఏ ఇతర కారణము చేతనైనను తిరిగి వచ్చినను దీనినే ఆఖరి నోటీసుగా భావించ వలసినది.
2. ఒకవేళ రుణగ్రహిత మరణించినచో వారి వారసులకు కూడా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.
3. ధరావత్తులు బ్యాంకు వారిచే వేలం తేదీ మధ్యాహ్నం 12.30 గంటలకు మాత్రమే స్వీకరించబడును.
4. విజయవంతమైన పాటాదారుడు వేలం తేదీ మధ్యాహ్నం 4 గంటల లోగా ధరావత్తు మినహా మిగిలిన బాట మొత్తమును చెల్లించి నగలను సొంత బాధ్యత వహించి పొందవలెను.
5. నగల బాధ్యతను పాటకు ముందుగానే పాటాదారుడు సరిచూసుకోవలెను అందుకు బ్యాంకు బాధ్యత వహించదు.
6. ఏ విధమైన ముందస్తు ప్రకటన లేకుండానే వేలంను పాక్షికంగా గాని పూర్తిగా గాని రద్దు చేయు అధికారము బ్యాంకుకు గలదు.
7. పాటదారుడు సరైన ఫోటో మరియు చిరునామా రుజువులను ప్రాథమికముగా దాఖలు చేయుట తప్పనిసరి.
8. ఇతర పూర్తి నియమ నిబంధనల కొరకు పైన ఉదహరించిన బ్రాంచ్ నందు సంప్రదించగలరు.
9. అమ్మకం పన్నును కొనుగోలుదారుడే భరించవలసి ఉంటుంది.

ఇట్లు
ద కరూర్ వైశ్య బ్యాంక్ లిమిటెడ్,
వీఆర్ కాలనీ బ్రాంచ్ మేనేజర్, కర్నూలు.

కర్నూలు
తేదీ : 6-06-2024

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, గురువారం 06, జూన్ 2024

ఎమ్మెల్యే గిత్త జయ సూర్యకు ఘన సత్కారం

విశాలాంధ్ర - నందికొట్కూరు: మండల పరిధిలోని కొణిదెల గ్రామ ఆలయ ధర్మకర్త కిరణ్ కుమార్, టీడీపీ నాయకులు ఎమ్మెల్యే గిత్త జయ సూర్యను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గం టీడీపీ పాలనలో మాండ్ర శివానందరెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. నందికొట్కూరు నియోజకవర్గం అంచలంచలుగా అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తారన్నారు. అనంతరం టిడిపి ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు, మండ్రా దంపతులకు గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొంగర కృష్ణ, కొంగర నాగ శేషులు, సాలె బాబు, బెస్త రాజు, ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ లింగాల స్వాములు మాదిగ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నీట్ ఫలితాల్లో నారాయణ విజయ పరంపర

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నీట్ 2024 ఫలితాల్లో జాతీయ స్థాయి మార్కులలో కర్నూలు నారాయణ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని నారాయణ విద్యా సంస్థల యాజమాన్యం ప్రశంసించింది. కర్నూలు నారాయణ కళాశాల నుండి టి. ఫణిధర్ రెడ్డి 700 మార్కులు, పి. మహమ్మద్ ఇర్ఫాన్ 685 మార్కులు, జి. తేజస్ సాయి 672 మార్కులు, కె. తన్మయి 670 మార్కులు, జి. జీవన్ కుమార్ రెడ్డి 661 మార్కులు, షేక్ మహమ్మద్ సైఫ్ రోషన్ 658 మార్కులు, కె. ఐశ్వర్య వర్మ 656 మార్కులు, ఎన్.భావికా రెడ్డి 653 మార్కులు, ఎస్. సుమయ 651, ఇలాంటి మార్కులు మరి ఎన్నో సాధించారు.700 మార్కులు అపైన ఒక్కరు, 650 మార్కులపైన 9 మంది, 600 మార్కులపైన 32 మంది, 550 మార్కుల పైన 85 మంది, 500 మార్కులపైన 124 మంది, 450 మార్కులపైన 181 మంది, 400 మార్కుల పైన 242 మంది విద్యార్థులు సాధించారు.అత్యున్నత ప్రతిభ కనబరచిన విద్యార్థులందరిని నారాయణ యాజమాన్యం సన్మానించింది. కార్యక్రమంలో కళాశాల డీజీఎం టి.గోవర్ధన్ రెడ్డి, డీన్లు ఆంజనేయ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ కె. హవీల ప్రసాద్, టి.కౌసల్య, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బీసీ బాలతిమ్మారెడ్డికి ఘన నివాళి అర్పించిన బీసీ కుటుంబ సభ్యులు

విశాలాంధ - బనగానపల్లె: కీర్తిశేషులు బీసీ బాల సుబ్బారెడ్డిలేని లోటు తీరలేనిదని బీసీ జనార్దన్ రెడ్డి కుటుంబ సభ్యులు తెలిపారు. కీర్తిశేషులు బీసీ బాల తిమ్మా రెడ్డి నివాసంలో 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సొంతం కావడంతో ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి, బీసీ ఇందిరమ్మ దంపతులు, మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి, బీసీ రామనాథ్ రెడ్డి, బీసీ మనోహర్ రెడ్డి, బీసీ మౌర్యనాథ్ రెడ్డి లతో పాటు కుటుంబ సభ్యులందరూ కలిసి కీ.శే. బీసీ గుర్రెడ్డి, లక్ష్మమ్మ దంపతులకు, బీసీ బాలతిమ్మారెడ్డిల చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి, మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి మాట్లాడుతూ బీసీ కుటుంబంపై ఉన్న అపారమైన నమ్మకంతో ప్రజలు ఘన విజయాన్ని అందించారని ఈ విజయం ఎప్పటికీ మరచిపోలేనిదన్నారు. తమ తల్లిదండ్రుల స్ఫూర్తితోనే ప్రజా సేవ చేస్తూ, ప్రజల కోరిక మేరకు రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు. 2014, 2019 ఎన్నికల్లో బీసీ బాల తిమ్మారెడ్డి అందించిన సహాయ, సహకారం మరువలేనివన్నారు. బనగానపల్లె నియోజకవర్గ ప్రజల సంక్షేమం అభివృద్ధిని పరుగులు పెట్టడమే తన ముందున్న లక్ష్యమన్నారు.

నంద్యాల నుంచి పార్లమెంట్‌లో అడుగుపెట్టనున్న తొలి మహిళ..

- 1.17 లక్షల భారీ మెజారిటీ
- శబరి గెలుపుతో సంబరాలు జరుపుకున్న బైరెడ్డి అనుచరులు

విశాలాంధ్ర - నంద్యాల : భారత రాజ్యాంగంలోనే కీలక పదవులైన రాష్ట్రపతి, ప్రధాన మంత్రి పదవులకు పంపిన దేశంలోనే ఏకైక లోక్ సభ నియోజకవర్గంగా నంద్యాల ప్రత్యేక గుర్తింపు కలిగింది. నంద్యాల నుంచి తొలిమహిళా ఎంపీగా లోక్ సభలో అడుగుపెట్టి డాక్టర్ బైరెడ్డి శబరి చరిత్ర సృష్టించబోతోంది. 1952లో నంద్యాల లోక్‌సభ నియోజకవర్గం ఏర్పడింది. స్వాతంత్ర్యానంతరం 1952లో జరిగిన ఎన్నికల్లో మొదటి పార్లమెంట్ సభ్యులుగా స్వతంత్ర అభ్యర్థి రాయసం శేషగిరి రావు, కాంగ్రెస్ అభ్యర్థి సూడా రామిరెడ్డిపై విజయం సాధించారు. అనంతరం పలు కారణాలవల్ల నంద్యాల లోక్ సభ నియోజకవర్గం రద్దయ్యింది. నంద్యాల లోక్‌సభ నియోజకవర్గంలోని ప్రాంతాలను కర్నూలు, మార్కాపురం నియోజకవర్గాలలో విలీనం చేశారు. దీంతో జిల్లాలో కర్నూలు, ఆదోని, నంద్యాల, మార్కాపురం లోక్ సభ నియోజక వర్గాలుగా ఏర్పాటు అయ్యాయి. 1957లో ఎన్నికలు జరిగాయి. ఆదోని నుంచి పెండెకంటి వెంకటసుబ్బయ్య, కర్నూలు నుంచి ఉస్మాన్ అలీఖాన్, మార్కాపురం నుంచి సి.బాలిరెడ్డిలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా విజయం సాధించారు. మళ్ళీ 1962 లో జరిగిన ఎన్నికల్లో కర్నూలు నుంచి యశోదారెడ్డి, ఆదోని నుంచి పెండెకంటి వెంకట సుబ్బయ్యలు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నిక కాగా, మార్కాపురం నుండి జి.ఎల్ల మందా రెడ్డి కమ్యూనిస్ట్ పార్టీ అభ్యర్థిగా విజయం సాధించారు. 1967లో ఎన్నికలు జరిగే నాటికీ తిరిగి నంద్యాల ప్రత్యేక పార్లమెంట్ నియోజకవర్గంగా అవతరించింది. ప్రకాశం జిల్లాలోని గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గాన్ని కలిపి నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గంగా ఏర్పాటు చేశారు. 1977లో జనతాపార్టీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించి ఏపీ నుండి ఆ పార్టీకి ఎంపికైన ఏకైక అభ్యర్థిగా పార్లమెంట్ లో నీలం సంజీవరెడ్డి అడుగుపెట్టారు. ఆ తర్వాత నీలం సంజీవరెడ్డి భారత రాష్ట్రపతిగా కూడా ఎన్నుకోబడి ఆ పదవికే వన్నె తెచ్చారు. పెండెకంటి వెంకటసుబ్బయ్య ఐదు సార్లు నంద్యాల లోక్‌సభ నుండి విజయం సాధించి సిల్వర్ జూబ్లీ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందారు. కేంద్ర మంత్రిగా, కర్ణాటక, ఒరిస్సా రాష్ట్రాలకు గవర్నర్‌గా ఎన్నో ఉన్నత పదవులు చేపట్టారు. 1991లో అప్పటి మాజీ ప్రధానమంత్రి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజీవ్ గాంధీ హత్యకు గురయ్యారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్‌లో మెజారిటీ రావడంతో పీవీ నరసింహ రావును కాంగ్రెస్ పార్టీ ప్రధాన మంత్రిగా చేసింది. అప్పటి నంద్యాల సిట్టింగ్ ఎంపీ గంగుల ప్రతాప్ రెడ్డి తన ఎంపీ పదవికి రాజీనామా చేసి నంద్యాల లోక్ సభ నుంచి పీవీ నరసింహారావును పోటీకి ఆహ్వానించారు. 1991లో జరిగిన ఎన్నికల్లో నంద్యాల లోక్ సభకు ఉప ఎన్నిక జరిగింది. తెలుగువారు ప్రధాని హోదాలో పీవీ పోటీ చేస్తుండడంతో టీడీపీ అధినేత, అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు టీడీపీ నుంచి పీవీపై పోటీ పెట్టలేదు. బీజేపీ మాత్రం పీవీపై పోటీ పెట్టింది. ఆ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి బంగారు లక్ష్మణ్‌పై 5,80,085 భారీ మెజారిటీ సాధించి దేశంలోనే రికార్డ్ సాధించి, గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ నమోదు చేసి పీవీ నరసింహారావు నంద్యాల ఎంపీగా విజయం సాధించారు. తిరిగి 1996లో జరిగిన ఎన్నికల్లో పీవీ నరసింహారావు పోటీ చేసి విజయం సాధించినప్పటికీ నంద్యాల ఎంపీగా రాజీనామా చేశారు. పునర్విభజనకు ముందు నంద్యాల ఎంపీ సెగ్మెంట్‌లో కోవెలకుంట్ల, ఆళ్లగడ్డ, పాణ్యం, నందికొట్కూరు, నంద్యాల, ఆత్మకూరు, గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, పునర్విభజన తర్వాత నంద్యాల ఎంపీ పరిధిలో ఆళ్లగడ్డ, శ్రీశైలం, నందికొట్కూరు, పాణ్యం, నంద్యాల, బనగానపల్లె, డోన్ అసెంబ్లీ నియోజకవర్గాలు ప్రస్తుతం కొనసాగుతున్నాయి. 1952లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సూరా రామిరెడ్డిపై స్వతంత్ర అభ్యర్థి రాయసం శేష గిరిరావు 6604 వేల మెజారిటీతో గెలుపొందారు. 1957 (ఆదోని) బీఎస్పీ అభ్యర్థి వైజీ గౌడ్‌పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి.వెంకట సుబ్బయ్య విజయం సాధించారు. 1957 (మార్కా పురం) కాంగ్రెస్ అభ్యర్థి సి.బాలిరెడ్డి గెలుపొందారు. 1962లో (ఆదోని) ఇండిపెం డెంట్ అభ్యర్థి శంకర్ రెడ్డిపై కాంగ్రెస్ అభ్యర్థి పి.వెంకటసుబ్బయ్య గెలిచారు.1962లో (మార్కా పురం) కమ్యూనిస్ట్ పార్టీ అభ్యర్థి జి.యల్ల మందారెడ్డి విజయం సాధించారు. 1967లో ఇండిపెండెంట్ అభ్యర్థి ఎల్లారెడ్డి, సీపీఐ నుంచి స్వామిరెడ్డి, కాంగ్రెస్ నుంచి పి.వెంకటసుబ్బయ్య పోటీ చేయగా కాంగ్రెస్ అభ్యర్థి పి.వెంకటసుబ్బయ్య గెలుపొందారు. 1971లో కాంగ్రెస్ (ఎన్) అభ్యర్థిగా పోటీ చేసిన అంకిరెడ్డిపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి.వెంకటసుబ్బయ్య గెలిచారు. 1977లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి.వెంకట సుబ్బయ్యపై జనతా పార్టీ అభ్యర్థి నీలం సంజీవ రెడ్డి 33743 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 1978 ఉప ఎన్నికల్లో జనతా పార్టీ అభ్యర్థి గోమాంగోపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి.వెంకట సుబ్బయ్య గెలుపొందారు. 1980లో కాంగ్రెస్ (యు) పార్టీ అభ్యర్థి అసిఫ్ పాషాపై కాంగ్రెస్ అభ్యర్థి పి. వెంకట సుబ్బయ్య 41 వేల మెజారిటీతో గెలుపొందారు. 1984లో కాంగ్రెస్ అభ్యర్థి పి.వెంకట సుబ్బయ్యపై టీడీపీ అభ్యర్థి మద్దూరు సుబ్బారెడ్డి 50,265 ఓట్లతో విజయం సాధించారు. 1989లో టీడీపీ అభ్యర్థి మద్దూరు సుబ్బారెడ్డిపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొజ్జా వెంకట రెడ్డి 56,262 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 1991లో బీజేపీ అభ్యర్థిగా ఎస్పివై రెడ్డి, టీడీపీ అభ్యర్థిగా చల్లా రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గంగుల ప్రతాప్ రెడ్డిలు పోటీ చేయగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంగుల ప్రతాప్ రెడ్డి 1,88,765 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 1991 ఉప ఎన్నికల్లో కమ్యూనిస్ట్ పార్టీ అభ్యర్థిగా మండ్ల సుబ్బారెడ్డి, బీజేపీ అభ్యర్థిగా బంగారు లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పీవీ నరసింహారావు పోటీ చేయగా కాంగ్రెస్ అభ్యర్థి పీవీ నరసింహారావు 5,80,035 భారీ మెజారి టీతో విజయం సాధించారు. 1996లో ఎన్టీఆర్ టీడీపీ అభ్యర్థిగా బైరెడ్డి శేష శయనారెడ్డి, టీడీపీ అభ్యర్థిగా భూమా నాగిరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా పీవీ నరసింహారావు లు పోటీ చేయగా కాంగ్రెస్ అభ్యర్థి పీవీ నరసింహారావు 98,530 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 1996 ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పీవీ రంగయ్య నాయుడుపై టీడీపీ అభ్యర్థి భూమా నాగిరెడ్డి 4,40,142 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. 1998 లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంగుల ప్రతాప్ రెడ్డిపై టీడీపీ అభ్యర్థి భూమా నాగిరెడ్డి 4650 ఓట్లతో గెలుపొందారు. 1999లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంగుల ప్రతాప్ రెడ్డిపై టీడీపీ అభ్యర్థి భూమా నాగిరెడ్డి 72,609 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 2004 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా శోభా నాగిరెడ్డిపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎస్పివై రెడ్డి 1,11,679 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 2009లో టీడీపీ అభ్యర్థి ఎన్ఎండీ ఫరూక్‌పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎస్పీవై రెడ్డి 90,847 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 2014లో టీడీపీ అభ్యర్థి ఫరూక్‌పై వైసీపీ అభ్యర్థి ఎస్పీవై రెడ్డి 1,05,766ఓట్ల మెజారిటీతో గెలు పొందారు. 2019 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి మాండ్ర శివానందరెడ్డిపై వైసీపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి 2,50,119 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 2024 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోచా బ్రహ్మానంద రెడ్డి, టీడీపీ అభ్యర్థిగా డాక్టర్ బైరెడ్డి శబరి పోటీ చేసి1.17లక్షల మెజారిటీతో గెలుపొందారు.

పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత

విశాలాంధ్ర - రుద్రవరం : ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రుద్రవరం అటవీరేంజ్ అధికారి శ్రీపతి నాయుడు తెలిపారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ నంద్యాల వారి ఆదేశాల మేరకు అహోబిలం సెక్షన్ పరిధిలోని బేస్ క్యాంపు దగ్గర గ్రామ ప్రజలు, వీఎస్ఎస్ సభ్యులు, దేవస్థానం సిబ్బంది, ఫారెస్ట్ సిబ్బంది పెద్ద ఎత్తున మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు మాట్లాడుతూ ప్రజలు పెద్ద ఎత్తున మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. అడవుల్లో చెట్లు మొక్కలు, వన్యప్రాణులు అంతరించిపోవడం వల్ల వాతావరణంలో సమతుల్యత లోపించి అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటి వాతావరణ సమతుల్యతను కాపాడాలన్నారు. అదేవిధంగా బాచేపల్లి బీట్ లోని కోమటి వాని బావి ప్రదేశము వద్ద రుద్రవరం రేంజ్ స్టాప్, వి ఎస్ ఎస్ సభ్యులు, అహోబిలం గ్రామ ప్రజలు అందరము కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అహోబిలండిప్యూటీ రేంజ్ అధికారి ముర్తుజావలి, ఆలమూరు సెక్షన్ ఆఫీసర్, ఎస్ మక్తర్ బాష, నూతల సెక్షన్ ఆఫీసర్ఎన్ శ్రీనివాసుల రెడ్డి, డి.వనిపెంట సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు నాయుడు, రుద్రవరం సెక్షన్ ఆఫీసర్ ఎం.నాగరాజు దేవస్థాన మఠం మేనేజర్ మురలీధరన్, సిబ్బంది, వీఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

కోట కందుకూరులో సంబరాలు..

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మండలంలోని కోట కందుకూరు గ్రామంలో మాజీ మంత్రి వర్యులు భూమా అఖిలప్రియ ఎమ్మెల్యేగా గెలిచిన శుభ సందర్భంగా కోట కందుకూరు గ్రామంలో టీడీపీ నాయకులు కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ జడ్పీటీసీ సుద్దపల్లె చాంద్ బాషా, సివిల్ కాంట్రాక్టర్ సన్నెబై గారి జిలాన్, మహిళా నాయకురాలు బీబీ మరియు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

కోట కందుకూరులో తెదేపా నాయకుల పూజలు: మండలంలోని కోట కందుకూరు గ్రామంలో బుధవారం టీడీపీ నాయకులు దర్గా వద్ద పూజలు నిర్వహించారు. ఆళ్లగడ్డ టిడిపి ఎమ్మెల్యే గా భూమా అఖిల ప్రియ విజయం సాధించడంతో కోట కందుకూరు మాజీ సర్పంచ్ నల్లగట్ల రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో తెదేపా మైనార్టీ నాయకులు దస్తగిరి స్వామికి తమ మొక్కుబడులు చెల్లించారు.

పచ్చని చెట్లు పర్యావరణానికి దిక్కు

విశాలాంధ్ర - వెలుగోడు : మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని వెలుగోడు అటవీ డివిజన్ అధికారి ఎంఏ ఖాన్ తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అటవీశాఖ ఉద్యోగులు వెలుగోడు శివారు ప్రాంతంలో గల అటవీశాఖ చెక్ పోస్ట్ నుండి ర్యాలీ గా బయలుదేరి పొట్టి శ్రీరాములు సెంటర్ లో మానవ హారం నిర్వహించి సామాజిక ఆరోగ్య కేంద్రం వరకు వెళ్లి అక్కడ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఒక్కొక్కరు ఒక మొక్క నాటుదాం..

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఒక్కొక్కరు ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని రుద్రవరం అటవీ క్షేత్ర అధికారి బి.శ్రీపతి నాయుడు అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అహోబిలం సెక్షన్ పరిధిలోని చీతల్ బేస్ క్యాంపు దగ్గర గ్రామ ప్రజలు, విఎస్ఎస్ సభ్యులు, అహోబిలం దేవస్థానం సిబ్బంది, రేంజ్ స్టాఫ్ అందరు కలిసి పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రుద్రవరం అటవీ క్షేత్రాధికారి మాట్లాడుతూ ప్రజలు పెద్ద ఎత్తున మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. బాచేపల్లి బీట్ లోని కోమటివాని బావి ప్రదేశం వద్ద రుద్రవరం రేంజ్ స్టాప్, వీఎస్ఎస్ సభ్యులు, అహోబిలం గ్రామ ప్రజలు నేరేడు, నెమలి నార, వెలగ, చింతా తదితర మొక్కలు అయినది. ఈ కార్యక్రమంలో అహోబిలం సెక్షన్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ముర్తుజావలి, ఆలమూరు సెక్షన్ ఆఫీసర్ మక్తర్ బాష, నూతల సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, రుద్రవరం సెక్షన్ ఆఫీసర్ నాగరాజుతో పాటు దేవస్థానం సిబ్బంది, వీఎస్ఎస్ సభ్యులు, రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాణాంతక వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

విశాలాంధ్ర-రుద్రవరం: ప్రాణాంతక వ్యాధులైన మలేరియా డెంగ్యూ మెదడువాపు వ్యాధి, చికెన్ గున్యా వంటి ప్రాణాంతక వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నరసాపురం వైద్యాధికారి బాబు తెలిపారు. మండల పరిధిలోని నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున గ్రామాలలో నీరు నిలువ చేరి, దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. తాగునీరు, ఆహారం కలుషితం అవడం వలన అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ జ్వరం, మెదడు వాపు వ్యాధి, చికెన్ గున్యా వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. కలుషితమైన నీరు ఆహారం తీసుకోవడం వలన వాంతులు, విరోచనాలు, టైఫాయిడ్, కలరా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రజలు ఇంటి లోపల బయట దోమలు వ్యాప్తి చెందకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తాగునీరు వేడి చేసి చల్లార్చి తాగాలని, ప్రతి వ్యక్తి ఎప్పటికప్పుడు ఉండిన ఆహారాన్ని వేడిగా ఉన్నప్పుడే తినాలని, వైద్యాధికారులు సిబ్బంది సూచనలు సలహాల మేరకు తగు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన ప్రజలను కోరారు. గ్రామాలలో ఎక్కడైనా గుంతలలో నీరు నిలువ ఉన్నా డ్రైనేజీలు సరిగా లేక నీరు నిల్వ చేరిన తాగునీటి కొళాయిలు మరమ్మతులకు గురైన సంబంధిత గ్రామ పంచాయతీ అధికారికి తెలియజేయాలన్నారు. ఎవరికైనా జ్వరము, విరోచనాలు, వాంతులు వచ్చిన వెంటనే అందుబాటులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స చేయించుకోవాలని ఆయన కోరారు.

ఇరిగెల సోదరులను సన్మానించిన జనసైనికులు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని శ్రీనివాసనగర్‌లో ఉన్న ఇరిగెల బ్రదర్స్ నివాసానికి బుధవారం జనసైనికులు భారీగా తరలించారు. అటు రాష్ట్రంలో ఉమ్మడి టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు అత్యధిక మెజారిటీ సీట్లు దక్కించుకోవడం, ఆళ్లగడ్డ ఉమ్మడి టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ విజయం సాధించడం జరిగింది. ఆమె గెలుపులో జనసేన కీలక పాత్ర వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఆళ్లగడ్డ తాలూకా జనసేన ఇన్చార్జి ఇరిగెల రాంపుల్లారెడ్డి, తాలూకా అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి, ఎస్.లింగందిన్నె సర్పంచ్ ఇరిగెల విశ్వనాథ్ రెడ్డి తదితరులను జనసైనికులు వారి అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వారిని సత్కరించడం జరిగింది.

ప్రొద్దుటూరు ఎమ్మెల్యేను సన్మానించిన ఇరిగెల సోదరులు : ప్రొద్దుటూరు టిడిపి ఎమ్మెల్యేగా సీనియర్ నాయకులు నంద్యాల వరదరాజుల రెడ్డి విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయనను బుధవారం ఆళ్లగడ్డ తాలూకా జనసేన ఇంచార్జ్ ఇరిగెల రాం పుల్లారెడ్డి బ్రదర్స్ పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

టీడీపీ విజయం కోసం అన్నితానై నడిపించిన తాతిరెడ్డి

విశాలాంధ్ర -నంద్యాల రూరల్: గత నెల జరిగిన పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికలలో టీడీపీ పార్ల మెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి, నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండీ ఫరూక్ గెలుపు కోసం అహర్నిశలు శ్రమించి, వారి గెలుపు కోసం ప్రముఖ న్యాయవాది, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి తాతి రెడ్డి తులసి రెడ్డి ఎంతో కృషి చేశారని నంద్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి మండ్ల గుర్రప్ప, మండల టీడీపీ నేతలు అంటున్నారు. నంద్యాల నియోజక ప్రజలు సుమారు 18ఏళ్ల పాటు శిల్పా కుటుంబం చేతిలో నుండి బయటపడడానికి టీడీపీ విజయమే ప్రధాన కారణమన్నారు. ఆరు నెలల కాలంలో ఆయన టీడీపీలో చేరి అప్పటినుండి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పార్టీ విజయం కోసం కృషి చేశారన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో నంద్యాల నియోజకవర్గంతో పాటు శ్రీశైలం, బనగానపల్లె, ఆళ్లగడ్డ నియోజకవర్గాల టీడీపీ అభ్యర్థుల విజయం కోసం ప్రధాన పాత్ర పోషించారని వారు తెలిపారు. తులసి రెడ్డి రాజకీయంగా ఉన్న లేకున్నా న్యాయవాది వృత్తిలో ఉంటూ ఎంతోమంది పేదలకు ఆర్థికంగా సహాయం చేసేవాడని, పేద విద్యార్థులకు ట్యూషన్స్ ఫీజులు చెల్లించేవాడని వారు తెలిపారు. ఎంపీ బైరెడ్డి శబరి,ఎమ్మెల్యే ఎన్ఎండీ ఫరూక్‌ల విజయం కోసం తాతిరెడ్డీ తులసి రెడ్డి చేసిన సేవలే కలిసి వచ్చాయని వారు పేర్కొన్నారు.

మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర - కర్నూలు : చెట్లను నరకడం వలన కాలుష్యం పెరిగిపోయి మనుగడే ప్రశ్నర్థకంగా మారిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, రాయలసీమ మహిళా సంఘ్ అధ్యక్షురాలు రాయలసీమ శకుంతల పేర్కొన్నారు. బుధవారం పర్యావరణ దినో త్సవాన్ని పురస్కరించుకొని అశోక్‌నగర్‌లోని పట్టణ మహిళా నిరాశ్రయ వసతి గృహం నందు రాయలసీమ శకుంతల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే నినాదంతో మొక్కలు నాటాలని ఆమె పిలుపునిచ్చారు. చెట్లు కొట్టివేయడం, అడవులను నరకడం వలన పకృతి సహజ సిద్ధమైన గాలిని పీల్చలేకపోతున్నమన్నారు. ప్రస్తుతం కరోనా పరిస్థితుల్లో ఆక్సిజన్ దొరకక అనేకమంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని. చెట్ల నుండి వచ్చే ప్రాణావాయువు లాంటి ఆక్సీజన్ కోల్పోతున్నామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.కృతిమ ఆక్సీజన్ పైన ఆధారపడుతున్నామన్నారు. ఇళ్ల దగ్గర, చుట్టుప్రక్కల ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, ఆ మొక్కలు పెద్దవిగా అయ్యో వరకు కాపాడుకోవాలన్నారు. మొక్కలు నాటిన వారిలో వసతి గృహం లోని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మలేరియా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - చాగలమర్రి : మలేరియా వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మలేరియా నివారణ జిల్లా సహాయ అధికారి వంప్రసాద్ రెడ్డి సూచించారు.బుధవారం మండలంలోని డి.వనిపెంట చెంచుగూడెంలో మలేరియా మాసోత్సవాల సందర్భంగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చెంచుగూడెంలో ర్యాలీ నిర్వహించి ప్రతి ఇంటి ఆవరణంలో మొదటి విడత డిడిటి పిచికారి చేసారు. అనంతరం మలేరియా సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి కరపత్రాలను పంపిణీ చేసారు. కార్యక్రమంలో ముత్యాలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శివ మోహన్ ,ఆరోగ్య విస్తరణ అధికారులు, జి.వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు హెల్త్ సూపర్వైజర్ జి.బాలస్వామి, సబ్ యూనిట్ అధికారి శివచంద్ర రెడ్డి,హెల్త్ సూపర్వైజర్ ఎంఎల్‌హెచ్‌పీ, ఆరోగ్య కార్యకర్త, ఆశలు పాల్గొన్నారు.

మొక్కు తీర్చుకున్న టీడీపీ నేతలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : సార్వత్రిక ఎన్నికలలో తమ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు విజయం సాధిస్తే 101 టెంకాయలు కొడతామని మొక్కున్న టీడీపీ నాయకులు బుధవారం అయ్యప్పస్వామి గుడి వద్ద టెంకాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. కర్నూలు, పాణ్యం, పత్తికొండ ఎమ్మెల్యేలుగా టీజీ భరత్, కేఈ శ్యాంబాబు, గౌరు చరితలు గెలవాలని మొక్కుకున్నట్లు తెలిపారు. మంగళ వారం జరిగిన లెక్కింపులో అనూహ్యంగా భారీ మెజారిటీతో విజయం సాధించడం జరిగిందని వివరించారు. దీంతో అయ్యస్వామి వారికి 101 టెంకాయలుకొట్టి మొక్కుతీర్చుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు కురువ ధనుంజయ, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేష్, మాజీ ఎంపీపీ మాదేశ్, విశ్వనాథ్‌చౌదరి, నారాయణ, రాము, ప్రసాద్‌గౌడ్, సంతోష్‌గౌడ్, సురేంద్రగౌడ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమి గెలుపుపై హర్షం వ్యక్తం

విశాలాంధ్ర- కర్నూలు ఎడ్యుకేషన్: కర్నూలు బార్ అసోసియేషన్ ఎదుట బార్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణ మూర్తి, ప్రధాన కార్యదర్శి బిఎస్ రవికాంత్ ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం కర్నూల్ బార్ అసోసియేషన్ ఎదుట మిఠాయిలు పంచుకొని న్యాయవాదులు మరియు టిడిపి లీగల్ సెల్ ప్రసాద్, జగదీష్, బిజెపి లీగల్ సెల్ మోహన్ రెడ్డి, జనసేన లీగల్ సెల్ నాయకులు న్యాయవాదులకు మిఠాయిలు పంపించేశారు ఈ సందర్భంగా కర్నూల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి కృష్ణమూర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి బిఎస్ రవికాంత్ ప్రసాద్ మాట్లాడుతూ కర్నూల్ లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత కర్నూలుకు హైకోర్టు బెంచి త్వరగా తీసుకురావాలన్నారు. న్యాయవాదుల సంక్షేమ కోసం ప్రత్యేకమైన చట్టాలు తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం చొరవచ్చు పాలన్నారు. గతంలో వైకాపా ప్రభుత్వం న్యాయవాదుల పైన అనేకమైనటువంటి దాడులు జరిగాయన్నారు అలాంటివన్నీ పునరువతం కాకుండా సమించుకొని ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ రవి గువెర, దాశెట్టి శ్రీనివాసులు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం ఆత్మకూరు పట్టణంలోని శ్రీ నారాయణ విద్యా విహార హై స్కూల్ నందు మొక్కలను నాటి కార్యక్రమం అడవి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ బీఎస్ఎన్ మూర్తి పాల్గొని పర్యావరణ పరిరక్షణ గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులకు వివరించారు. తదుపరి స్కూల్ ఆవరణలో మొక్కలు నాటినారు తదుపరి ఆత్మకూరు పట్టణంలోని పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన కలిగిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అండ్ ఫీల్డ్ డైరెక్టర్ ప్రాజెక్ట్ టైగర్ నంద్యాల సాయిబాబా, డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్ట్ టైగర్ ఆత్మకూర్ రామ కొండారెడ్డి, ఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం.పట్టాభి తదితరులు పాల్గొన్నారు.